హైదరాబాద్ వార్త

పెరగనున్న మెట్రో చార్జీలు?

-తీవ్ర నష్టాల్లో హైదరాబాద్ మెట్రో రైలు
-నష్టాలను తప్పించుకునేందుకు ఎల్అండ్‌టీ కసరత్తులు
-ఇప్పటికే హాలీడే కార్డు, మెట్రో కార్డుపై 10 శాతం డిస్కౌంట్ రద్దు
-ప్రస్తుతం కనిష్ఠ ఛార్జీ రూ.10. గరిష్ఠంగా ఛారీలు రూ.60
-బెంగళూరులో 44శాతం పెంచిన మెట్రో రైలు ఛార్జీలు

హైదరాబాద్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

మెట్రో రైలు ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది. మెట్రో రైలు నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎల్ అండ్ టీ మెట్రో సంస్థ తీవ్ర నష్టాల్లో కూరుకు పోవడంతో ఛార్జీలను పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇదివరకే బెంగళూరు మెట్రో ఛార్జీలను 44 శాతం మేర పెంచారు. ఈ నేప థ్యంలో హైదరాబాద్‌లో ఛార్జీలను ఎంత పెంచాల నే అంశంపై ఎల్ అండ్ టీ కసరత్తులు చేస్తోంది. ఇందులో భాగంగానే హాలీడే సేవర్ కార్డు, మెట్రో కార్డుపై లభించే 10 శాతం డిస్కౌంట్‌ను తొలగిం చింది. మెట్రో రైలు ప్రాజెక్టు కారణంగా ఎల్ అండ్ టీ సంస్థ భారీ నష్టాలను ఎదుర్కొంటోంది. సంస్థ వెల్లడించిన వివరాల ప్రకారం సుమారు రూ.6,500 కోట్ల నష్టం వాటిల్లినట్లు సమాచా రం. ఛార్జీల పెంపుదల కోసం ఎల్అండ్‌టీ గతం లోనే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అయితే పలు కారణాల వల్ల ప్రభుత్వం ఆ ప్రతిపా దనకు అంగీకరించలేదు. ఎల్ అండ్ టీ హైదరా బాద్ మెట్రోరైలు సంస్థ.2017 నవంబరు నుంచి దశలవారీగా మెట్రోరైలు సేవలు అందుబాటులోకి వచ్చాయి.హైదరాబాద్ మెట్రో రైలు సేవలు దేశంలోనే అతి పెద్ద పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పిపిపి) ప్రాజెక్టుగా నిలిచింది. ఈ మెట్రో సేవలు నగరంలోని ముఖ్య ప్రాంతాలను కలుపుతూ ప్రతిరోజూ లక్షలాది మందికి సేవలందిస్తున్నాయి. అధిక రహదారి ట్రాఫిక్, కాలుష్య సమస్యల నేప థ్యంలో మెట్రో సేవలు నగర ప్రజల దైనందిన జీవితంలో ఒక భాగంగా మారాయి.ఈ నేపథ్యం లో మెట్రో సేవలు ప్రారంభించినప్పటి నుంచి గత ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు మెట్రోరైలు నష్టాలు రూ.6,500 కోట్లకు చేరాయని సంస్థ పేర్కొంది. స్టేషన్లు, మాల్స్‌లో రిటైల్ స్పేస్ లీజ్, ప్రకటనలతో ఆదాయ మార్గాలను మెరుగుపర్చుకో వడానికి సంస్థ నిరంతర ప్రయత్నాలు చేస్తున్నా నష్టాలు భరించలేని స్థాయికి చేరాయంటోంది. కరోనా కారణంగా తీవ్రంగా నష్టపోయామని మె ట్రోరైలు ఛార్జీలను సవరించాలని ఎల్ అండ్ టీ 2022లో అప్పటి బీఆర్ఎస్ సర్కారుకు విజ్ఞప్తి చేయగా.. సానుకూలంగా స్పందించిన సర్కారు ఫేర్ ఫిక్సేషన్ కమిటీ ఏర్పాటు చేయాలని కేంద్రా న్ని కోరింది. కేంద్ర ప్రభుత్వం మెట్రో రైల్వే ఆపరే షన్ అండ్ మెయింటనెన్స్ యాక్ట్2002 కింద ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఎల్ అండ్ టీ ప్రతిపా దనలు, ప్రయాణికుల అభ్యంతరాలు పరిశీలించాక ఛార్జీల పెంపునకు కమిటీ ఓకే చెప్పింది. అయితే, అప్పటి పరిస్థితుల దృష్ట్యా ఛార్జీల పెంపునకు నాటి బీఆర్ఎస్ సర్కారు అంగీకరించలేదు. దీంతో ఛార్జీల పెంపు ప్రతిపాదన పక్కన పడింది. రా ష్ట్రంలో ప్రభుత్వం మారడం, కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రావడంతో తాజాగా ఈ ప్రతిపాదనను మెట్రో మరోసారి తెరపైకి తీసుకొచ్చింది. భారీ నష్టాలను చవిచూస్తున్నామని, ఛార్జీల పెంపునకు ఆమోదం తెలపాలని ప్రభుత్వాన్ని కోరింది. దీంతో ఛార్జీల పెంపు తప్పేలా లేదని అధికారవర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం కనిష్ఠ ఛార్జీ రూ.10. గరి ష్ఠంగా ఛారీలు రూ.60 ఉన్నాయి. దీనిపై ఎంత పెంచాలి? ఎప్పుడు పెంచాలి? మొదట పెంచి ఆ తర్వాత తగ్గించాలా? ఇలా పలు కోణాల్లో సంస్థ యోచిస్తోంది. ఇప్పటికే రూ.59తో ఉన్న హాలీడే సేవర్ కార్డును రద్దు చేసింది. మెట్రో కార్డుపై రద్దీవేళల్లో 10 శాతం రాయితీని ఎత్తివేసింది.

ఎన్నికల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

-ఎలాంటి పొరపాట్లు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలి
-రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి
నోడల్ అధికారి డా.సునందరాణి తదితరులు

హైదరాబాద్,ఏప్రిల్ 17,ప్రభాతవార్త: ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వరా దని రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి పోలింగ్, కౌంటింగ్ అధికారులకు సూచించారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గురువారం ఉదయం జీహె చ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం లో పోలింగ్ ప్రిసైడింగ్ అధికారు లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, ఓపిఓ లకు రెండో విడత ఎన్నికల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా అనురాగ్ జయంతి మాట్లాడుతూ... పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియకు సంబంధించిన నియమ నిబంధనల పై పూర్తి అవగాహన కల్పిం చుకోవాలని సూచించారు. ఎన్నికలు పారదర్శ కంగా, ఆరోగ్యకరమైన వాతావరణంలో సజావుగా జరిగేలా బాధ్యతగా విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ సాధారణమే అయిన ప్పటికీ అజాగ్రత్తగా ఉండవద్దని, ఎలాంటి తప్పి దాలకు తావివ్వకుండా ఎవరి బాధ్యతలు వారు సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ మొదలు పోలింగ్ ముగిసే వరకు చేయా ల్సిన ప్రక్రియను ఆయన వివరించారు. ముఖ్యం గా బ్యాలెట్ పేపర్ అకౌంట్, పేపర్ సీల్, బ్యాలె ట్ బాక్స్ ఓపెన్, సీల్ తదితర అంశాలపై పూర్తి సుశిక్షితులై ఉండాలని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిబంధనల ప్రకారం జరగాలని, ఎలాంటి తప్పిదాలు లేకుం డా కౌంటింగ్ సిబ్బంది పనిచేయాలన్నారు. శిక్షణ లో భాగంగా పోలింగ్ అధికారులకు పోలింగ్ కేం ద్రంలో చేయాల్సిన ఏర్పాట్లు, పోలింగ్ మెటీరి యల్స్, బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్ చెక్ చేసుకోవడం, ఎన్నికల నియమ నిబంధనలు, బ్యాలెట్ బాక్సుల సీల్ విధానం, సంబంధిత ఫా రాలు పూరించడం, ప్రిసైడింగ్ అధికారి అధికారా లు, విధులు, పోలింగ్ అధికారుల విధులు తదితరాలను మాస్టర్ ట్రైనర్స్ వివరించారు. అదే విధంగా కౌంటింగ్ ప్రక్రియలో నిర్వర్తించాల్సిన విధులు, నియమ నిబంధనలను కౌంటింగ్ అధికా రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి డా.సునంద రాణి, మాస్టర్ ట్రైనర్లు విజయలక్ష్మి (పి.ఓ యు.సి.డి), మమత (ఈఈ ఎలక్ట్రికల్), పోలింగ్ పిఓలు, ఏపిఓలు, మైక్రో అబ్జర్వర్, ఓపిఓలు, కౌంటింగ్ సూపర్ వైజర్లు, అసిస్టెంట్స్ లు, మైక్రో అబ్జర్వర్ లు తదితరులు పాల్గొన్నారు.

ఉస్మానియా ఆసుపత్రిలో ఆరుదైన శ్రస్త చికిత్స

-12 సంవత్సరాల బాలుడికి కాలేయ మార్పిడి విజయవంతం

కొలుకున్న బాలుడి,తం డ్రి,తల్లితో పాటు ఉస్మానియా ఆసుపత్రి వైద్య బృందం

గోషామహల్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అవయ దానంపై ప్రజలకు అనేక ఆపోహలు ఉన్నాయని అని,అవి సరికావని,జీవన్మతుల్లో ఒకరి నుంచి 9 అవయవాల ద్వారా ఇతరులకు ప్రాణ దానం చేయవచ్చునని ఉస్మానియా ఆసు పత్రి సూపరిండెంటెంట్ ప్రొఫెసర్,డాక్టర్ రాకేష్ సాహయ్ వెల్లడించారు.గురు వారం ఈసందర్భం గా ఆసుపత్రిలో 12 ఏళ్ల బాలుడికి సర్జికల్ గ్యా స్ట్రో ఎంటరాలజీ విభాగం వైద్యులు చేసిన కాలే య మార్పిడి శ్రస్త చికిత్స వివరాలను వెల్లడించా రు. కృష్ణ జిల్లా,మచ్చిలి పట్నం, రెడ్డి పాలెం గ్రామానికి చెందిన మన్మథరెడ్డి,స్వాతి దంపతుల రెండవ కుమారుడు నిఖిల్‌రెడ్డి(12) నాలుగు సంవ త్సరాల క్రితం నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.స్థానిక వైద్యుల సూచనల మేరకు ఉస్మాని యా ఆసుపత్రికి వెళ్లగా వివిధ రోగ నిర్ధారణ పరీక్షలు చేశారు.గత మార్చి 17వ తేదిన ఉస్మానియా ఆసుపత్రి వైద్యులను సంప్ర దించారు.సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగం అధిపతి డాక్టర్ సిహెచ్. మధుసూధన్ నేతృత్వం లోని వైద్యుల బృందం బాలుడికి కాలేయం దెబ్బతిన్నట్లు గుర్తించి,కాలేయ మార్పిడి అవసర మని నిర్ధారించారు.కుమారుడికి కోసం కాలేయం ఇచ్చేందుకు తల్లి స్వాతి ముందు కు రావడంతో అతిడి నుంచి 250 గ్రాముల కాలే యాన్ని సేక రించారు.సర్జికల్ గ్ర్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు, నెఫ్రాలజీ,అనస్థీషీయా తదితర విభాగాల సమ న్వయంతో దాదాపు 20 గంటల పాటుశ్ర మించి బాలుడికి కాలేయ మార్పిడి శస్ర చికిత్సను విజ యవంతంగా పూర్తి చేసినట్లు రాకేష్ సహాయ్ తెలిపారు.తల్లి కొడుకు కొలుకొవడంతో వారిని డిశ్చార్జ్ చేశారు.కాలేయ మార్పిడి చేసే సౌలభ్యం లేదని,ఉస్మానియా ఆసుపత్రిలోని అత్యాధునిక పరికరాలు,నిష్ణాతులైన వైద్యుల సమన్వయంతోనే ఇది సాధ్యమయిందన్నారు.కాలేయ మార్పిడి శస్ర చికిత్సలకు సాధారంగా 20 యూనిట్ల రక్తం అవ సరమవుతుందని,కాని ఈ బాలుడికి ఎక్కువ రక్తం అవసరం లేకుండా పోయిందని,విజయ వంతం గా కాలేయ మార్పిడి చేశామన్నారు.ప్రైవేట్ ఆసు పత్రుల్లో అయితే కోటి రూపాయలు ఖర్చు అవు తుందని డాక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ మధుసూ ధన్ తెలిపారు.ప్రపంచంలోనే మొట్టమొదటి ఈ ఆధు నాతమైన శ్రస్తచికిత్స అన్నారు.వివిధ విభాగా ల వైద్యులు,నర్సింగ్ సిబ్బంది,నాలుగవ తరగతి ఉద్యోగుల సహాయ సహకారాలు వెలకట్టలేనిది అన్నారు.దీనికి తోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.ఉస్మానియా ఆసుపత్రి ప్రొఫెసర్లు వాసిఫ్‌అలీ,సుధర్శన్‌రెడ్డి,అభిమన్యుసింగ్,చంద్రశే ఖర్,మాధవి,రమేష్ కుమార్, రఘు,లక్ష్మి నారా యణ,వైద్యులు సునీల్,ఉమాదేవి, నదీం, సుబ్బ లక్ష్మి,మాధవి,కృష్ణ,నల్లకిషోర్,మంజుల,సాయిసు ధ,నర్సింగ్ నర్సింగ్ సూపరిండెంటెంట్ మం గమ్మ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి తమకు సాటి లేరని ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు నిరూపించుకున్నారు.

అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి స్వాధీనం

-వివరాలు వెల్లడించిన ఆర్‌పిఎఫ్ సిఐ ప్రవీణ్‌కుమార్

స్వాధీనం చేసుకున్న 6లక్షల విలువగల 12కిలోల గంజాయి

నాంపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : రైల్వే పోలీసు ఉన్నతాధికారుల సూచనల మేరకు గురువారం మధ్యాహ్నం 12.30గంటల సమయంలో జీఆర్‌పి హైద రాబాద్, ఆర్‌పిఎఫ్ సిబ్బంది సంయుక్త తనిఖీలు నిర్వహిస్తుండగా లింగంపల్లి రైల్వేస్టేషన్‌లో రైలు నంబరు 11020 కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లోని జనరల్ కోచ్ ముందు టాయిలెట్ దగ్గర అనుమానాస్పదరీతిలో ప్రీరియార్టి అనే లేబుల్ చేయబడిన ఒక ఎరుపురంగు ట్రాలీ సూట్‌కేస్ ఉండడం గమనించారు. సదరు సూట్‌కేట్ యజమాని గురించి విచారణ చేయగా ఎవ్వరూ ఆ సూ ట్‌కేస్ తమదని ముందుకు రాలేదు. వెంటనే సాక్షుల సమక్షంలో వీడియో తీసుకుని ప్లాట్‌ఫాం నంబరు 1లో ఆ సూట్‌కేస్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సూట్‌కేస్ తెరిచి చూడగా అందులో గోధుమరంగు ప్యాకింగ్‌తో చుట్టబడి న 13 ప్యాకెట్లు గంజాయిని కనుగొన్నారు. ఆ 13 ప్యాకెట్ల గంజాయిని తూకం వేయగా 12 కిలోలు ఉన్నట్లు, ఆ గంజాయి విలు 6,00,000 రూ పాయలు ఉంటుందని తెలిపారు. సాక్షుల సమక్షంలో గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు, ఈ విషయంలో కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఐఆర్‌పి సీఐ బి. ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయం : ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వివేకానంద

దుండిగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వ హించిన చలో వరంగల్ సభ సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌తో పాటుగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఛలో వరంగల్ సభ విజయవంతంపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్ల కాలంలో బంగారుమయంగా మార్చారని అన్నారు. స్వల్ప ఓటు శాతంతో మనం అధికారాన్ని కోల్పోయినా, అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ పార్టీ 16 నెలల్లో ప్రజలకు చేసింది ఏమి లేక రాజ్యాంగం ముసుగులో రాజకీయ పబ్బం గడు పుకుంటున్నారని అన్నారు. అసలు రాజ్యాంగంలో ఏమేమి ఉంటాయో తెలి యని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగు తున్నారని, కాంగ్రెస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడిగొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. చలో వరంగల్ పేరుతో పార్టీ నిర్వహిస్తున్న 25వ రజో త్సవ వేడుకల కార్యక్రమానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక బస్సులలో కుత్బుల్లా పూర్ నియోజకవర్గం నుంచి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లి కుత్బు ల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీ పటిష్టత క్యాడర్ సత్తా చాటాలని తెలియ జేయాలన్నారు. రాబోయే రోజుల్లో స్థానికంగా ప్రజలతో మమేకమై సమస్య లను పరిష్కరించేందుకు కృషి చేయాలని, కష్టపడి పనిచేసిన నాయకులు, కార్యకర్తల కోసం పార్టీ పనిచేస్తుందని అన్నారు. అంతకముందు తెలంగాణ తల్లికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి పూలమాల వేశా రు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కార్పొరేషన్, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలకు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతి నిధులు, పార్టీ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, పాక్స్ డైరెక్టర్లు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తార్నాక ప్రాంతవాసులకు గుడ్ న్యూస్

-నేడు తార్నాక జంక్షన్ రీఓపెన్
-8 ఏండ్ల ట్రాఫిక్ కష్టాలకు చెక్

తార్నాక, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : గత కొన్ని సంవత్సరాలుగా మూసి ఉన్న తార్నాక జంక్షన్ మళ్లీ వాహనదారులకు అందుబాటులోకి రానుంది. తార్నాక జంక్షన్ ను రీ ఓపెన్ చేసేందుకు ట్రాఫిక్ సిటీ పోలీసులు ఏర్పా ట్లు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి లాలాపేట్ వైపు వాహ నాలు నేరుగా రాకపోకలు సాగించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఏప్రిల్ 18నుంచి మే 2 వరకు ట్రయల్ రన్ నిర్వహించనున్నారు నల్ల కుంట ట్రాఫిక్ పోలీసులు.

రాష్ట్రపతి నిలయంలో ప్రపంచ వారసత్వ సంపద మహోత్సవం

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న వేద కుమార్

అల్వాల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ప్రపంచ వారసత్వ సంపద మహోత్సవం గురువారం జరిగింది. నగరం లోని పలు పాఠశాలలకు చెందిన సుమారు 1600 మంది విద్యార్థులు మహత్సవంలో పాలు పంచుకున్నారు. దేశంలోని నాలుగు రాష్ట్రపతి నిలయాలు ఢిల్లీ, బొల్లారం, శిమ్లాకు చెందిన వారసత్వ చారిత్రాత్మక కట్ట డాలకు సంబధించిన ప్రత్యేక వీడియోను ప్రదర్శించడం జరిగింది. డక్కెన్ హెరిటేజ్ అకాడమి ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ మణికొండ, శ్రీమతి మధు వెట్టోరి మినిస్ట్రీ ఆఫ్ కల్చర్. కావా డిజైన్ స్టూడియో ఫౌండర్ శ్రీమతి కల్పన రమేష్ ఇతర ప్రముఖులు మహోత్సవంలో పాలు పంచుకున్నారు.

నిజాంపేట్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన అధికారులు..

అక్రమ నిర్మాణాలు కూల్చివేస్తున్న అధికారులు

నిజాంపేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

బాచుపల్లి మండల పరిధిలోని బాచుపల్లి, నిజాంపేట్ సైదప్ప బస్తీలో వెలసిన అక్రమ నిర్మాణాలను రెవిన్యూ అధికారులు గురువారం నెల మట్టం చేసారు. అక్రమ నిర్మాణాల సమాచారం అందుకున్న బాచుపల్లి ఎమ్ఆర్ఓ పూల్‌సింగ్ ఆదేశాలమేరకు రెవిన్యూ సిబ్బంది సంఘటన స్థలా నికి చేరుకొని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.

గోదాంలో అగ్ని ప్రమాదం

బూడిదగా మారిన అలంకరణ సామగ్రి

అల్వాల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అలంకరణ సామగ్రి గోదాములో అగ్ని ప్రమా దం జరగడంతో సుమారు ఆరు లక్షలు రూపాయలు విలువైన సామగ్రి బూడిద గా మారింది. అల్వాల్ సాయిరెడ్డి కాలనీలో శుభకార్యాలులో వాడే సామగ్రికి సంబంధించిన గోదాము ఉంది. గురువారం ఆకస్మాత్తుగా గోదాములో మంటలు ఎగిసి పడ్డాయి. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమికం అంచనాకు అగ్నిమాపక శాఖ వచ్చింది. ప్రమాదం జరిగిన సమయంలో కార్మికు లు ఎవరు లేక పోవడంతో ప్రాణ నష్టం తప్పింది. అగ్నిమాపక శాఖ వాహనం మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకుని రావడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఔటర్‌పై వ్యక్తి దుర్మరణం

నార్సింగి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ఔటర్ రింగ్ రోడ్డుపైకి వెళ్లిన ఓ పాదచా రిని వేగంగా దూసుకు వచ్చిన కారు ఢీకొట్టడంతో అతడు అక్కడికక్కడే దుర్మర ణం చెందాడు. ఈ సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కోకాపేట టోల్‌ప్లాజా సమీపంలో తెలంగాణ పోలీసు అకాడమి నుంచి పటాన్‌చెరువు వైపుకు టిఎస్07జెజి0077 కారు వేగంగా వస్తుండగా, కేఎం స్టోన్ 02 వద్ద ఔటర్ రింగ్ రోడ్డుపై రోడ్డు దాటేందుకు ఓ వ్యక్తి వచ్చాడు. వేగం అదుపు చేయలేక కారు డ్రైవర్ ఆ పాదచారిని ఢీకొట్టాడు. ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలైన సదరు వ్యక్తి సంఘటనా స్థలంలోనే దుర్మరణం చెందాడు. సమాచారం అందుకున్న నార్సిం గి పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహంను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడు 55-60.ఏళ్ల మధ్య వయసు ఉంటాడని, నీలంరంగు షర్ట్, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, తెల్లని గడ్డం, చామన ఛాయ రంగు కలిగి ఉన్నాడని, ఇతడి సంబంధీకులు ఎవరైనా ఉంటనే ఉస్మానియా మార్చురీని గాని, నార్సింగి పోలీసులను గాని సంప్రదించాలని పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

సంజీవరెడ్డి నగర్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అమీర్‌పేటలోని ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి సమీపంలో ఓ వ్యక్తి అప స్మారక స్థితిలో పడి ఉన్నాడని స్థానికుల అందించడం తో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్. ఆర్.నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సింహ్మ 30 అనే వ్యక్తి శ్వాస సమస్యతో బాధపడుతున్నాడని, అతన్ని వెంటనే 108 అంబులెన్స్‌ద్వారా గాంధీ ఆసుపత్రిలో చేర్చగా మరుసటి రోజు అ వ్యక్తి మృతి చెందినట్లు గాంధీ ఆసుపత్రి వారు ఎస్.ఆర్.నగర్ పోలీ సులకు సమాచారం తెలియజేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని ఇన్ స్పెక్టర్ శ్రీనాథ్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బీహార్ గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులకు శిక్షణ

అత్తాపూర్ ఏప్రిల్ 17,ప్రభాతవార్త : బీహార్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ రూరల్ డెవలప్మెంట్ పంచాయతీ రాజ్ సంస్థల ఎన్నికైన ప్రతినిధులకు, గ్రామ పంచాయతీ అధ్యక్షులకు 7 రోజుల శిక్షణను నిర్వహి స్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్‌డిపిఆర్), హైదరాబాద్, బీహార్ రాష్ట్రం నుండి 200 ముఖియాలకు సంబంధించిన మొదటి బ్యాచ్ కోసం మూడు రోజుల ఎక్స్‌పోజర్ విజిట్‌ను నిర్వహిస్తోంది. ఈ పంచాయతీ ప్రతినిధులు 17 నుండి ఏప్రిల్ 19 వరకు ఎన్ఐఆర్‌డిపిఆర్ సమన్వయంతో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని ఉత్తమ పనితీరు కనబరిచిన గ్రామ పంచాయతీలను సందర్శిస్తారు. ఈ కార్యక్రమాన్ని గురువారం హైదరా బాద్‌లోని ఎన్ఐఆర్‌డిపిఆర్ క్యాంపస్‌లో ఎన్ఐఆర్‌డిపిఆర్‌లో ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెల్‌కు నాయకత్వం వహిస్తున్న బీహార్ కేడర్ సివిల్ సర్వెంట్ జెఆర్‌కె రావు, ఐఏఎస్ (రిటైర్డ్) ప్రారంభించారు. ఇతర రాష్ట్రాల నుండి ముఖియాలకు నేర్చుకోవడానికి జీవితకాల అవకాశాన్ని కల్పిం చినందుకు బీహార్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు. తన పరిచయ వ్యాఖ్యలలో, ఎన్ ఐ ఆర్ డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, ఐఏఎస్, దక్షిణాది రాష్ట్రాల నుండి ఉత్తమ పనితీరు కనబ రిచిన గ్రామ పంచాయతీల నుండి, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలం గాణ నుండి ఉత్తమ పద్ధతుల నుండి కొన్ని ఉదాహరణలను ఇవ్వడం ద్వారా పంచాయతీలకు క్రాస్‌లెర్నింగ్ అవసరాన్ని తెలిపారు.సెంటర్ ఫర్ పంచా యతీ రాజ్ అసోసియేట్ ప్రొఫెసర్ హెడ్ డాక్టర్ అంజన్ కుమార్ భంజా స్వాగత ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్‌లో పాల్గొన్నారు.

ప్రారంభ సమావేశం తరువాత, తెలంగాణకు చెందిన ఇద్దరు మాజీ సర్పం చ్‌లు కట్టా సమరసింహ రెడ్డి మరియు నర్సిమ్లు తమ గ్రామ పంచాయతీల సుపరిపాలన కార్యక్రమాలకు సంబంధించిన తమ అనుభవాలను పంచుకు న్నారు.సీటీ ఐ జార్ఖండ్ మాజీ ప్రిన్సిపాల్ మరియు పిఆర్ నిపుణుడు అజిత్ కుమార్ సింగ్ గ్రామ పంచాయతీల స్టాండింగ్ కమిటీల పాత్రలు మరియు బాధ్యతలపై చర్చించారు, తెలంగాణలోని ఐదు ఎంపిక చేసిన గ్రామ పంచా యతీలకు, అవి అన్నారం, చేగూర్, రాయుకుల్, సర్దార్ నగర్ మరియు పెద్ద తుప్రాకు తీసుకెళ్లారు. ఈ ఎక్స్‌పోజర్ సందర్శనలను తెలంగాణ ప్రభుత్వం లోని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయం చేసి సులభతరం చేసింది.వివిధ గ్రామ పంచాయతీలకు ఎక్స్‌పోజర్ సందర్శనలను ఎన్ ఐ ఆర్ డి పి ఆర్ అధ్యాపకులు, డాక్టర్ అంజన్ కుమార్ భంజా, డాక్టర్ ఆర్. చిన్న దురై, డాక్టర్ సి. కతిరేసన్, డాక్టర్ ప్రత్యూస్న పట్నాయక్ మరియు డాక్టర్ ఆర్. అరుణ జయమణి, శిక్షణ నిర్వాహకుల మద్దతుతో సమన్వయం చేస్తున్నారు.

డివిజన్‌లో కార్పొరేటర్ పాదయాత్ర

పాదయాత్రలో కార్పొరేటర్ జితేందర్‌నాథ్

అల్వాల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మౌలిక వసతులు కల్పించడానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామని మచ్చబొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధి లోని శరణ్‌నగర్, రాయల్ ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాలులో కార్పొరే టర్ పాదయాత్ర చేశారు. వరద నీటి కాలువలో పూడికతీత, రోడ్లు తదితర సమస్యలను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారు. శరణ్ నగర్ రోడ్లు పాడవడానికి స్థానికంగా నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం కారణమని జితేందర్‌నాథ్ పేర్కొన్నారు. బిల్డర్ రోడ్డును నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని లేని పక్షం వాహ నాలు రాకపోకలు ఆపి వేయాలని ఆయన అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డిసి శ్రీనివాస్ రెడ్డి, డిఇ రఘు, ఎఇ రవళి, వర్క్ ఇన్‌స్పెక్టర్ అఫ్రోజ్ కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, గురు చరణ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి అభిషేకం విశేషాలంకరణ

మండపారాధనం, లక్ష్మీగణపతి హోమం, రుద్ర, దేవి, నవగ్రహాది, హోమాలు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: చిక్కడపల్లి బాపూనగర్ శ్రీ రాజరాజజేశ్వర దేవాలయం 41 వార్షికోత్సవ వేడుకలు గురువారం అంగరంభ వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ ఉత్సవాలలో భాగంగా ఉదయం చక్రమేరు శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి అభిషేకం విశేషాలంకరణ జరిగింది. అనంతరం కలశ స్థాపనం, మండపారాధనం, లక్ష్మీగణ పతి హోమం, రుద్ర, దేవి, నవగ్రహాది, హోమాలు పూర్తి అయిన అనంతరం లలిత సహస్రనామపారాయణం, కుంకుమార్చన, మహామంగళహారతి కార్యక్రమం ఆలయం వేదపండితులు శివశ్రీ ఎం.ఆనందస్వామి, వేదపండితుల మంత్రోచ్చారణ జరిగింది. శుక్రవారం ఉదయం చక్రమేరు శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి సుగం ధ ద్రవ్యాలు, ఫలరసముల పంచామృతములతో అభిషేకం, మండ పారాధన, లక్ష్మీగణపతి, దేవి హోమం, అమ్మవారి మూలమంత్ర హోమం, పూర్ణాహుతి, విశేష ఆశీర్వచనం తీర్థప్రసాద వితరణ, సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తుల సామూహిక అభిషేకం, ఊరేగింపు, నందికోల సేవ ఉంటుంది. 19న మధ్యాహ్నానం అన్నప్రసాద కార్యక్రమం ఉంటుంది. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ కోరింది.

కృతిమ మేధతో రూపొందించిన 'ఈ పిల్ల' గీతం విడుదల

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కిషోర్‌కుమార్

సైఫాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: కృతిమ మేధ (ఏఐ) సాంకేతిక తో తొలిసారిగా జానపద గీతం గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విడుదలైంది. దీనిని కిన్ని మ్యూజిక్ స్టూడియోస్‌కి చెందిన ఏనుగు కిషోర్‌కుమార్ రచించిన 'ఈ పిల్ల' అనే జానపద గీతం (ఫోక్ సాంగ్) ప్రోమోను ఆయన విడుదల చేశారు. అలాగూ ఈ పాటకు సంబంధించిన పోస్టర్‌ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నిమషాల వ్యవధిలో పాటలు సృష్టించడం సాధ్యమవుతుందని సరైన పదబంధాలతో రచించిన ఈ పాటల ద్వారా భావాలను వ్యకీకరించే అవకాశం లభిస్తుందన్నారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు యూట్యూబ్ ఛానల్ (కిన్ని మ్యూజిక్ స్టూడియోస్) హెటిటిపిఎస్://యూట్యూబ్.కాం/ఎట్‌దరేట్‌ఖ్‌కిన్నిమ్యూజిక్‌స్టూడి యోస్ ద్వారా విడుదల చేస్తామన్నారు. హేమలత, ఏనుగు సునీ షారెడ్డి సంయుక్త నిర్మాణంలో రూపొందించిన ఈ పిల్ల అనే ఈ పాటకు హర్ష నృత్యరీతులు సమకూర్చగ, చైతన్య దర్శకత్వం వహించారు. ఎడిటింగ్ వంశీకృష్ణ చేపట్టారు. ఈ పాటలో వంశీ కృష్ణ, సరస్వతి చౌహాన్ నటించారు.

కళా వికాసంలో సాంస్కృతిక సంస్థల కృషి ఎనలేనిది

పురస్కారాలు ప్రదానం చేస్తున్న పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ప్రతిభను గుర్తించి గౌరవిం చడం సత్సంప్రదాయమని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త అన్నారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగ రాయ గానసభలో జరిగిన నాట్య వసంతో త్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సాం స్కృతిక సంస్థలు కళా వికాసానికి కృషి చేయడం అభి నందనీయమని అన్నారు. మన సంస్కృతీ సంప్రదా యాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధరంగాల ప్రముఖులకు ఉగాది స్వర్ణనంది పురస్కారాలను ప్రదానం చేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు హార్టికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.చ క్రపాణి, ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ నేషనల్ ఆడ్వైజర్ డాక్టర్ కొమటిరెడ్డి గోపాల్రెడ్డి, సంప్రదా య కూచి పూడి నాట్యగురువు ఏలేశ్వరపు చలపతి శాస్త్రి, కథక్ కళాక్షేత్ర డైరెక్టర్ పండిట్ డాక్టర్ అంజిబాబు, రచ యిత్రి ముత్తేవి భారతి, అంజనీకుమారి, సాహితీ విధూషిమణి, రమాదేవి బుక్కప ట్నం, కళ్యాణి, గొల్లకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఎసిపికి పలువురు శుభాకాంక్షలు

ట్రాఫిక్ ఏసిపి హరి ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు

సంజీవరెడ్డి నగర్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: కేరళలో జరిగిన ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ 2025 టేబుల్ టెన్నిస్ పోటీల లో డబుల్స్‌మిక్స్‌డ్ విభాగంలో 2 కాంస్య పతకాలు సాధించిన వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి హరిప్రసాద్‌ను ఆయన కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్. ఆర్.నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పె క్టర్ సైదులు తదితరులు

ముట్టడికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఈడి ఆఫీస్ ముట్టడికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా వెళుతున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

చలో యిడి ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి తరళి వెళుతున్న బోరబండ కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్.

మహాధర్నాకు తరలివెళ్లిన కాంగ్రెస్ నేతలు

కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో...

జీడిమెట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : నేషనల్ హెరాల్డ్ పత్రి క అంశంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై బీజేపీ ప్రభుత్వం కక్షపూరితంగా చార్జిషీట్‌లో వారి పేర్ల నమోదు ను ఖండిస్తూ నిరసనగా గురువారం ఈ.డి కార్యాలయం ముందు ధర్నాకు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బయలు దేరారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాసరెడ్డి, మాజీ కౌన్సిలర్ ఎం రాము గౌడ్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెం ట్ మనీష్ యాదవ్, మైనార్టీ నాయకులు రషీద్ బేగ్, చాంద్ భాషా, కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, మాజీ కౌన్సిలర్ జయరాం, బైరి శివకుమార్ గౌడ్, దప్పు నరేందర్, ఏనుగులు శ్రీకాంత్ రెడ్డి, షాకీర్, రమేష్ మంజూ ల్కర్, కృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్, విజయ్ గుప్తా, సదానంద్, లాల్ మొహమ్మద్, చోటు, సంతోష్ రెడ్డి, కుంటి సుమన్, మహిపాల్ రెడ్డి, కే శంకర్, యాసిన్, శ్రీని వాస్ గౌడ్, అంజి ముదిరాజ్, చిన్న, ఖదీర్, రిజ్వాన్, శ్రీ హర్ష, సుధాకర్, కిరణ్ రెడ్డి, నాగిరెడ్డి, శ్రీకాంత్, నవీన్ మ రియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి...

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: ఎఐసిసి పిలుపు, టీపీసీసీ పిలుపు మేరకు కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాంపల్లి ఈడీ ఆఫీస్ ముట్టడికి గురువారం కాంగ్రెస్ కమిటీ సభ్యులు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్, మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్,రేష్మ నాయుడు, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మొయినుద్దీన్, మేకల రమేష్, మగ్దుం భాయ్, నితీష్ గౌడ్, శివ చౌదరి, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్, సుంకయ్య, సంధ్య, కృష్ణవేణి, యూత్ ఐకాన్ శంకర్, జావేద్, నాయ కులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. మోడీ డౌన్ డౌన్, ఈడి డౌన్ డౌన్, అమిత్ షా డౌన్ డౌన్, అను నినాదాలు చేసుకుంటూ ఈడి ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు.

ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో...

కంటోన్మెంట్, ఏప్రిల్ 17 ప్రభాతవార్తః ఏఐసీసీ అగ్రనేతలు శ్రీమతి సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లను నేషనల్ హెరాల్డ్ కేసు ఛార్జిషీట్‌లో నిదీ చేర్చడానికి నిరసనగా హైద ర్‌గుడా ఈడి కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ చేపట్టిన మహా ధర్నా కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన క్యాంపు కార్యాలయం నుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలి గా బయలుదేరి వెళ్లారు.దేశంలో కాంగ్రెస్ పార్టికి, రాహుల్ గాంధి గారికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్చుకోలేక బిజెపి రాజకీయ కక్షసాధింపులకు దిగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యాంసన్ రాజు, చిర్రబోయిన వైష్ణవి, వి,సి సంతోష్ యాదవ్,బద్రి యాదవ్,నరేష్,శ్రీరామ్ ఆనంద్, సత్యనారాయణ, సదానంద్, నాగినేని సరితలు పాల్గొన్నారు.

బోరబండ డివిజన్ నాయకులు...

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : ప్రశ్నించే ప్రతి పక్షాల గొంతు నొక్కడమే పరిపాలన అనుకుంటూ కేంద్రం లోని బీజేపి ప్రభుత్వం పాలన సాగిస్తుందని గ్రేటర్ మాజీ ఉపమేయర్ స్టాండింగ్ కమిటి మెంబర్ బోరబండ కార్పోరే టర్ బాబాఫసియుద్దీన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై నేషనల్ హెరాల్డ్ కేసు నమోదు చేసినందుకు నిరసనగా గురువారం టిపిసీసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా జరిగింది. ఈకార్యక్రమానికి బోరబండ డివిజన్‌నుంచి బాబాఫసియుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నా యకులు యిడి కార్యలయానికి పెద్ద ఎత్తున ర్యాలీగా తరలి వెళ్ళారు. ఈకార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.అశోక్ తో పాటు పలు బస్తీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు గ్రామీణ స్థాయిలో తీసుకెళ్లాలి

- ఆల్ ఇండియా ట్రైబల్ జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ నాయక్

తార్నాక, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభు త్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామీణ స్థా యిలోకి వెళ్లడం లేదని, సంక్షేమ పథకాలను గ్రామీణ స్థాయిలో తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. గురువారం ఉస్మానియా యూని వర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆల్ ఇండియా ట్రైబల్ జెఏసి ప్రోటోకాల్ చైర్మన్ గోపి నాయక్ హాజరయ్యా రు. ఈ సందర్భంగా సురేష్ నాయక్, గోపి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంవత్సర కాలంలో ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిం దన్నారు. సన్న బియ్యం, భూభారతి లాంటి పథకాల కు శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. నిరుద్యోగుల కోసం 53 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. సంక్షేమ పథకాలు గ్రామీణ స్థాయిలోని ప్రజలకు చేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవ గాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంద న్నారు. గ్రామ స్థాయిలో ఉండే నాయకులను పరుగు

ఓ.యూ ఆర్ట్స్ కాలేజ్ ఎదుట జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

లు పెట్టిస్తే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్తాయని అన్నారు. స్థానిక నాయకులు ప్రజల్లోకి పథకాలు వెళ్లే విధంగా కృషి చే యాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల అంశంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీకి ఆల్ ఇండియా ట్రైబల్ జేఏసీ తరపున తమ సంపూర్ణ మద్దతు ఉం టుందని అన్నారు. కార్యక్రమంలో గణేష్ నాయక్, మ హేందర్, వినోద్, భాస్కర్ నాయక్, నాగా నాయక్, శంకర్, నవీన్, దేవేందర్, ప్రమోద్ పాల్గొన్నారు,

విద్యార్థి దశ నుండే ఈతను బోధన చేయాలి : సామాజిక కార్యకర్త రవీందర్

జీడిమెట్ల, ఏప్రిల్ 17, ప్రభాతవార్త

వేసవికాలం వచ్చిందంటే చాలు చెరువులు, కుంటలు, నదులలో దిగి పిల్లలు యువకులు ప్రాణాలు కోల్పోతు న్నారని, పిల్లలు నిండు ప్రాణాలను అరికట్టాలంటే విద్యార్థి దశ నుండే ఈతను ఒక పాఠ్యాంశంగా చేర్చి బోధన చేయాలని సామాజిక కార్యకర్త రవీందర్ పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లా డుతూ ఈత నేర్చుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కాళ్ళు చేతులు ఆడిస్తూ ప్రమాదం నుండి బయట పడవచ్చు, ఈతపై అవగాహన లేని పిల్లలు భయంతో నీరు తాగి మునిగిపోయి ప్రమాదాలకు గురైవుతారు. ఆసమయంలో పైనయున్నవారు తాడు కర్ర, చున్నీ, దోతి లాంటి సాధనాలను అందిస్తే వారిని కాపాడ వచ్చు అనే విధంగా విద్యారులకు బోధించి.. పెద్దల సాయంతో ఈత నేర్చుకున్నచో పరీక్షలలో అధనంగా 2 మార్కులు ఇస్తామని ప్రభుత్వం ఉద్యోగాల కొరకు ప్రయత్నించే వారికి ఈత, రావాలని ప్రభుత్వం ప్రోత్సహిస్తే భావి ఫౌరుల ప్రాణాలను రక్షించగలరు. ఈ విషయంపై గత 20 సంవత్సరాలుగా పోరాడు తున్న సామాజిక అవగాహనతో పోరాడుతూ గత ము ఖ్య మంత్రులయిన వైస్సార్, కెసిఆర్ ఇతర అధికారు లకు 30జిల్లా కలెక్టర్‌లకు, ఎంఎల్‌ఏలకు ఎమ్మెల్సీల కు వినతిపత్రాలు అభ్యర్థనలు ఇచ్చాము కాని ఫలితం శూన్యం.. గురువారం ఖమ్మంలో సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి.

ఈ విధంగా ఒక నివేదిక ప్రకారం ఈత ఒక సాధన అని తెలియక రెండు తెలుగు రాష్ట్రాలలో 1000 నుండి 1200 మంది ఇక దేశంలో 30 వేల నుండి 50 వేల మంది విద్యార్థుల యువకుల ప్రాణా లు కేవలం ఈత రాక చనిపోతున్నారు. ఈతకు వెళ్లిన పిల్లల మరణంతో కన్న తల్లిదండ్రుల కడుపుకోత మిగి లిస్తున్నారు. ఇప్పటికైన ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని కోరారు.

ఇళ్ల మధ్యలో తిరుగుతున్న పాముల నుంచి ప్రజలను రక్షించాలి

- మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

నార్సింగి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లాలమ్మ గార్డెన్‌లో ఇళ్ల మధ్య తిరుగుతున్న పాముల నుంచి ప్రజలను రక్షిం చాలని మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ పరిధిలోని లాలమ్మ గార్డెన్,శ్రీరాంనాగర్ కాల నీల్లో బిఆర్ఎస్ ప్రతినిధుల బృందం పర్యటించి, ప్రజ లు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు తెలుసుకు న్నారు. ముఖ్యంగా గత కొన్ని నెలల నుంచి లాలమ్మ గార్డెన్‌లో ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాల్లో పాములు తిష్టవేసుకొని, తరుచూ ఇళ్లల్లోకి వస్తున్నాయని, దీంతో ఎక్కడ పాములు వచ్చి కాటేస్తాయోనని తాము భయపడుతున్నామని స్థానికులు బిఆర్ఎస్ నాయకుల దృష్టికి తీసుకు వచ్చారు. శ్రీరాంనగర్ కాలనీలో డ్రైనే జి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉందని, నిత్యం డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతుంటుందని, దుర్వాసనను తాము భరిం చలేకపోతున్నామని కాలనీ ప్రజలు పేర్కొన్నారు. వీధి దీపాలు తరుచూ పాడైపోతున్నాయని, కొత్త బల్బులు అమర్చిన పది రోజుల్లోనే మళ్లీ కాలిపోతున్నాయని స్థానికులు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో కన్నా మణికొండలోనే మూడురెట్లు అధికంగా ఆస్థి పన్ను వసూలు చేస్తున్నారని, కానీ వసతుల కల్పనపై దృష్టి పెట్టడం లేదని బిఆర్ఎస్ నాయకులకు తెలిపారు.

మణికొండలోని లాలమ్మ గార్డెన్, శ్రీరాంనగర్ కాలనీల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు

మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని, ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. రేణుకా ఎల్లమ్మ గుడి వద్ద వైన్‌షాపు, బార్ అండ్ రెస్టారెంట్లకు అను మతి ఇవ్వడంతో వాహనాలన్నీ రోడ్లపైనే పార్కింగ్ చేస్తూ, రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు తెలిపారు. ప్రజలు తెలిపిన సమస్యలన్నిం టిని రాసుకుంటున్నామని, సంబంధిత శాఖల అధికా రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా ఒత్తిడి తీసు కు వస్తున్నామని సీతారాం ధూళిపాళ వివరించా రు. ఈ గుడ్‌మార్నింగ్ మణికొండ కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు నరేందర్, అందె లక్ష్మణ్‌రావ్, బాబు, మాల్యాద్రి నాయుడు, ఉపేంద్రనాథ్‌రెడ్డి, శ్రీకాంత్, హరి, కిరణ్, భానుచందర్, శ్రీధర్, రాజు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులు చరిత్రలో నిలిచిపోతారు

గన్‌ఫౌండ్రి,ఏప్రిల్ 17ప్రభాతవార్త: ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరా డి అమరులైన మాదిగ అమరవీరులకు వర్గీకరణ జి.ఓ నెంబర్ 33 కాఫీలను మాదిగ అమరవీరుల విగ్రహాల దగ్గరపెట్టి నివాళ్లు ఆర్పించి అంకితం చేశారు.అబిడ్స్ ఎంజె మార్కెట్ సమీపంలో ఉన్న మాదిగ అమర వీరుల విగ్రహాలకు పూలదండాలు వేసి నివాళ్లు ఆర్పి స్తూ సాధించిన వర్గీకరణ విజయం వారికి అంకితం ఇస్తున్నట్లు మాదిగదండోరా ఉద్యమ కారుల వేధిక చైర్మన్ డాక్టర్ రుద్రవరం లింగస్వామి మాదిగ తెలిపా రు.ఇప్పటి నుంచడి వచ్చేఉద్యోగ నోటిఫికేషన్లలో వర్గీకరణ ద్వారా ఉద్యోగాలను పొందే ప్రతి ఒకరు ఉద్యోగ పత్రాలతో వచ్చి మొదట మాదిగఅమరవీరుల అర్పించాలన్నారు.మొదటి జీతం అమరవీరుల కుటుం బాలకు ఇవ్వాలని కోరారు.విద్యార్థులు,మేధావులు ప్రతి ఒకరు పోన్నల సురేందర్‌మాదిగ,దామోదర్ మా

దిగ,మహేష్‌మాదిగ విగ్రహాలకు వచ్చి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించాలన్నారు.అమరవీరుల త్యాగాల ను గుర్తుగా వర్గీకరణ విజయానికి చిహ్నాంగాస్మృతి వనాల్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మాదిగ దండోరా ఉద్యమకారుల వేధిక అధ్యక్షులు జిల్లా వెంకటేష్ మాదిగ,దీపక్,నక్కరమేష్‌మాదిగ,మీసాల కురుమ య్య,బడగుగులబాలకృష్ణమాదిగ,విజయ్‌మాదిగ,పాల డుగు రమేష్ మాదిగ,బి.సంజీవ్ మాదిగ, కిరణ్ మాదిగ,ముక్కెర లక్ష్మన్‌మాదిగ, దాసరినరేష్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శ్రావణ్‌కుమార్‌కు విఎస్ఆర్ అభినందన

దాసోజు శ్రావణ్‌కుమార్‌ను సత్కరిస్తున్న విఎస్ఆర్

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: శాసనమండలి లో ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ కుమార్‌ను కలిసి రామ్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అభినందనలుతెలిపారు. మాజీ హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి తనయుడు నాయిని దేవేందర్‌రెడ్డితో కలిసి అసెంబ్లీ వద్ద దాసోజు శ్రావణ్‌కుమార్‌ను కలిసారు. దాసోజు శ్రవణ్ కుమార్ కు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు సిరిగిరి శ్యామ్, నేతా శ్రీనివాస్, రేషం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పి.వి.మనోహర్ రావుకు అంతర్జాతీయ ఉగాది పురస్కారం

పివి.మనోహర్‌రావును సత్కరించిన దృశ్యం

చిక్కడపల్లి, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: సర్వార్థ సంక్షేమ సమితి అధినేత, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త మాజీ ప్రధాని "భారతరత్న" స్వర్గీయ పి.వి.నరసింహారావు సోదరులు పి.వి.మనోహర్ రావు కు అంతర్జాతీయ ఉగాది పురస్కా రం అందుకున్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరా యగానసభలో వంశీ ఇంటర్నేషనల్ ఇండియా ఆధ్వర్యం లో వంశీ సంస్థల అధినేత, కళా బ్రహ్మ డాక్టర్ వంశీరామ రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారా న్ని అందుకున్నారు. ముఖ్య అతిథిగా శాసన మండలి సభ్యుడు బుద్ధ ప్రసాద్, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య మనవడు జివిఎన్. నరసింహం, తెలుగు విశ్వవి ద్యాలయం ఉప కులపతి ఆచార్య వెలుదండ నిత్యానంద రావు చేతులమీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో పివి. కిరణ్, వంశీ సంస్థల అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదే వి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ పాల్గొన్నారు.

అక్రమంగా నల్లా కనెక్షన్లకు మోటర్లు బిగిస్తే కఠిన చర్యలు : ఎండి అశోక్ రెడ్డి

అక్రమంగా నల్ల కనెక్షన్‌కు వాడుతున్న మోటర్లను సీజ్ చేసిన జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితరులు

సంజీవరెడ్డి నగర్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: అక్రమంగా మోటర్లను వాడుతున్న వారిపై ఎండి అశోక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2వ రోజు కొనసాగిన మోటర్ ఫ్రీటాప్ డ్రైవ్ ఎస్.ఆర్.నగర్, మధురా నగర్‌లలో పర్యటించిన ఎండి అశోక్ రెడ్డి, జిఎం.హరిశంకర్ వారి సిబ్బందితో కలిసిసి పర్యటించి పలు హాస్టల్స్, నివాసాల నుంచి 32 మోటర్లను స్వాధీనం చేసుకొని 38 మందికి ఫెనాల్టీ విధించారు. వ్యవసాయానికి వాడే మోటర్లతో నీటిని వాడుతున్నారని, మళ్లీ ఇలాంటి తప్పు చేస్తే నల్లా కనెక్షన్లు తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలు విభా గాల అధికారులు పాల్గొన్నారు.

అదృశ్యమైన బాలిక

**సంజీవరెడ్డి నగర్,ఏప్రిల

హజ్రత్ జీత పింటేరు దర్గాలో కార్పొరేటర్ ప్రార్థనలు

గంధ మహోత్సవం పాల్గొన్నా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త: బాచుపల్లిలో ఉన్న హజ్రత్ జితే పీర్ దర్గా గంధ మహోత్సవం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్, కేటీఆర్ నగర్ కాలనీల నుండి బుధవారం రాత్రి ర్యాలీగా వెళ్లి చాదర్ సమర్పించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాండల్ షరీఫ్ ఉత్సవాలకు వెళుతున్న ముస్లిం సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. మన డివిజన్ కుల మతాలకు అతీతంగా అందరూ అన్ని పండగలు కలిసి చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

ఆదరణ ఫౌండేషన్ సేవలు అభినందనీయం...

సమావేశంలో మాట్లాడుతున్న సర్వే సత్యనారాయణ

కెపిహెచ్బి కాలనీ, ఏప్రిల్ 17, ప్రభాతవార్త మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయఆదరణ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ అన్నారు. ఆదరణ ఫౌండేషన్ 22వ వార్షికోత్సవ సమావేశం జేఎన్టీయూ ఆడిటోరియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ 22 సంవత్సరాలుగా ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు నిస్వార్థంగా సేవలందిస్తూ ఇతర స్వచ్ఛంద సంస్థలకు దిక్సూచిలా ఉండడం హర్షణీయమన్నారు. మాజీ మంత్రి బాబు మోహన్ మాట్లాడుతూ ఆదరణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగడం గొప్ప విషయం అన్నారు. ఆదరణ ఫౌండేషన్ అధ్యక్షులు అరిగెల రఘునాథ్ బాబు మాట్లాడుతూ సమాజానికి సేవలు అదించాలన్న సదుద్దేశంతో 2003లో ఆదరణ ఫౌండేషన్ స్థాపించి నిరుపేదలకు సేవలందిస్తున్నామని తమకు సహకరించిన అధికారులకు ప్రముఖులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు విద్య వెంకట్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో భగవాన్ స్వచ్ఛంద సంస్థ అధినేత పి.ఎస్.ఆర్.కే భగవాన్, ఐఆర్ఎస్ అధికారి రైల్వే డైరెక్టర్ సంజీవరావు, డాక్టర్ చిన్నబాబు, డాక్టర్ మార్త రమేష్, డాక్టర్ యోబు, సినీనటి శివపార్వతి, కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, సాధు ప్రతాపరెడ్డి, మేకల మైఖేల్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వైశ్య సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక



వీరేష్ ముదిరాజ్‌ను ఆహ్వానిస్తున్న కార్యవర్గ సభ్యులు

నిజాంపేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త అంతర్జాతీయ వైశ్య సమాఖ్య నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు గురువారం కాసాని వీరేష్ ముదిరాజ్‌ను కలిశారు. ఈ సందర్భంగా నెల 20వ తేదిన ప్రమాణస్వీకార మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కాసాని వీరేష్ ముదిరాజ్ ను ఆహ్వానించటం జరిగింది. ఈ కార్యక్రమములో బాచుపల్లి ఐవిఎఫ్ ప్రెసిడెంట్ వి. ప్రవీణ్ కుమార్, రంజిత్, ఐవిఎఫ్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

లేబర్ అడ్డాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి : సిఐటీయూ

తుకారాంగేట్ చౌరస్తాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్మిక శాఖ అధికారులు నిష్మిత, మయూరి, సిఐటియు నాయకులు

కంటోన్మెంట్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: కార్మికుల దాహార్థిని తీర్చేందుకు లేబర్ అడ్డాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని సిఐటీయూ నాయకులు ఆర్.మల్లేశ్, ఎం.గోపాల్‌లు తెలిపారు. కార్మిక శాఖ ఆధ్వర్యంలో గురువారం తుకారాంగేట్ లేబర్ అడ్డా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని లేబర్ ఆఫీసర్లు నిష్మిత, మయూరి, జ్యోతిలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రమా, రాజ్యలక్ష్మి, రాము, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నేడు బిజెపి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..

నిజాంపేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త ఒకే దేశం ఒకే ఎన్నిక వికసిత్ భారత్ కోసం అనే కార్యక్రమంపై నేడు ఉదయం 11 గంటలకు ప్రగతినగర్, శ్రీకృష్ణ గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మీ సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ విచ్చేస్తున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు ఈ అవగాహన సదస్సులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి

-ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన యాదవ సంఘం నేతలు

కంటోన్మెంట్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: యాదవుల అభివృద్ధి, హక్కుల సాధన కోసం కృషి చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల సనత్ నగర్ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన గెలుబోయిన కుమార్ యాదవ్, పలువురు యాదవ సంఘం నేతలు గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని కార్యాలయంలో తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కుమార్‌ను తలసాని శ్రీనివాస్ యాదవ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసిన వారిలో యాదవ సంఘం నాయకులు రాములు యాదవ్, సత్యనారాయణ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాలేష్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, కిషోర్ యాదవ్, రఘు యాదవ్, మధు యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్, అరుణ్ గౌడ్, రాజేందర్ ఉన్నారు.

పండగలా బిఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలు జరుపుకోవాలి : ఎమ్మెల్యే పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: సికింద్రాబాద్ శాసనసభ్యుడు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అధ్వర్యంలో సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్. పార్టీ సర్వ సభ్య సమావేశం గురువారం సీతాఫలమండిలో జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మారావు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పుట్టిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ పండుగను ఈ నెల 27 వ తేదీన ఘనంగా జరుపుకుందామని అన్నారు. 27వ తేదీన ఉదయం 10.00 గంటలకు అన్ని డివిజన్‌లలో తోరణాలు, జెండాలతో అత్యంత సుందరంగా అలంకరణ చేసి జెండాలను ఆవిష్కరించాలని కోరారు. వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బీఆర్ఎస్ నాయకత్వాన్ని బలపర్చాలని పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. 10 లక్షల మందితో ఎల్కతుర్తి సభను బీ.ఆర్.ఎస్. నాయకత్వం నిర్వహిస్తోందని, సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కూడా భారీగా కార్యకర్తలు, జనం తరలి వెళ్ళాలని, అడ్డగుట్ట, తార్నాక, మెట్టుగూడ, సితాఫలమండీ,

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న పద్మారావు గౌడ్

బౌద్ధనగర్ డివిజన్ల నుంచి భారీగా వాహనాల్లో జనం తరలి వెళ్ళాలని, తను కూడా జనం వెంటే ఉంటానని తెలిపారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను చూసిన ప్రజలు మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారన్నారు. 16 నెలల పాలనతోనే అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంతో విసిగిపోయారని, కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటానికి పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని కోరారు. కార్పొరేటర్లు శైలజ, ప్రసన్న, సామల హేమ, సునీత, నేతలు ఆలకుంట హరి, కరాటే రాజు, నారాయణ, గుర్రం పవన్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతి

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుండిగల్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ గురువారం బౌరంపేట్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఎమ్మెల్సీ శంభిపూర్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. గత కొన్ని రోజులుగా నీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారంలో ఒక్క రోజు కూడా సరిగ్గా సరఫరా నీరు రావడంలేదని తెలిపారు. ఈ సందర్భంగా వారు స్పందించి వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలియజేయడం జరిగింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. రెండు మూడు రోజుల్లోనే సమస్యను పరిష్కరిస్తామని అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, బౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బెంబేడి బుచ్చిరెడ్డి, మురళీ యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మన్నె శేకర్ ముదిరాజ్, కటకం వీరేశ్, గోపాల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నేతలు

కంటోన్మెంట్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా కంటోన్మెంట్ బోర్డ్ వార్డ్7లోని టీచర్స్ కాలనీలో రాధాకృష్ణన్‌కు కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ఘననివాళులు అర్పించారు. అనంతరం కాలనీలో పర్యటించి పలు సమస్యల గురించి కాలనీ వాసులతో చర్చించారు. ఈ సమస్యల పైన కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓ స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్ళి ఈ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బిక్షపతి రెడ్డి, కాలనీ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, సబిత, రామ్ రెడి, బిజెపి సీనియర్ నాయకులు బాణాల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి వార్డ్ అధ్యక్షులు పవన్, ప్రశాంత్,మంజుల, శ్రీధర్ పాల్గొన్నారు.

ఉస్మాన్ బిన్ అల్ హజ్రీని పరామర్శించిన మధుయాష్కి గౌడ్

మెహిదీపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఉస్మాన్ బిన్ అల్ హజ్రీ గత మూడు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురై నానల్ నగర్ లోని ప్రీమియర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, కాంగ్రెస్ పార్టీ గుడిమల్కాపూర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ నాగారం వేణు గౌడ్ లు ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.

మోడల్‌గా నిలిచేలా సెట్విన్ కేంద్రం కార్యకలాపాలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: సీతాఫలమండీలోని సెట్విన్ శిక్షణా కేంద్రాన్ని తెలంగాణా రాష్ట్రంలోనే ఓ మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని, మరో రెండు అంతస్తుల్లో భవన సముదాయాన్ని నిర్మించి కొత్త ట్రేడ్‌లలో శిక్షణను కల్పిస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ తెలిపారు. గురువారం ఆయన సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, సిబ్బందితో ముచ్చటించారు. బ్యుటిషియన్, కంప్యూటర్, ఫాషన్ డిజైనింగ్, హోటల్ మానేజ్‌మెంట్, మొబైల్ రేపైరింగ్, సీ.సీ. కెమెరా రేపైరింగ్ విభాగాల కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్ళ క్రితం సీతాఫలమండీలో నెలకొల్పిన సెట్విన్ శిక్షణా కేంద్రం తన ప్రత్యేకతను చాటుకుంటుందని తెలిపారు. త్వరలో దీని కార్యకలాపాలు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రం ఇంచార్జ్ అనిత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఠాకూర్ అమర్ సింగ్

బస్తీబాట కార్యక్రమంలో పాల్గొన్న ఠాకూర్ అమర్ సింగ్, నాయకులు.

మెహిదీపట్నం, ఏప్రిల్ 17, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్ చార్జ్ ఠాకూర్ అమర్ సింగ్ అన్నారు. కార్వాన్ డివిజన్ అధ్యక్షులు ఉద్దడి జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం కార్వాన్ డివిజన్ లో బస్తిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఠాగూర్ అమర్ సింగ్ పాల్గొని డివిజన్ లోని పలు బస్తీలలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించిన అనంతరం మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, అర్హుల్లైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందేలా చూడాల్సిన బాధ్యత బిజెపి కార్యకర్తపై ఉందన్నారు. కార్యక్రమంలో దొంతుల శ్రీనివాస్, కట్ల అశోక్, గంజి రగునాథ్, ప్రవీణ్, సిరాం దాస్ గోపాల్, బాలకృష్ణ, శ్యామ్ లింగం, వెంకటేష్, నరేష్ జాదవ్, కుమార్, బీజేవైఎం నాయకులు గోవింద, దీపక్ లు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న మధుయాష్కి గౌడ్

బిజెపి అసమర్ధ పాలనపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం : కొలన్ రాజశేఖర్ రెడ్డి

నిజాంపేట్, ఏప్రిల్ 17, ప్రభాతవార్త బిజెపి అసమర్ధ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పెద్ద ఎత్తున పాదయాత్ర జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానపరచడం అంటే యావత్ మన దేశ ప్రజలను అవమానపరిచినట్లే అన్నారు. బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు. డివిజన్ స్థాయి, మండల స్థాయి, బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కోలన్ కృష్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్‌లు ఆగంపాండు, కొలను వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, కోలన్ బాల్ రెడ్డి, వడ్డెర సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంచం రమ, రజక సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పెదలంక నవ్య, ఎర్రోళ్ల విష్ణు, తడకంటి సాయిరాజ్, ఎర్రోళ్ల యేసు, ఇంద్రకాంటి శ్రీనివాస్ గౌడ్, ఎత్తరి మహేందర్, శరత్ కుమార్, దూసకంటి గిరి, రంజిత్ గౌడ్, కృష్ణ కమ్మెట, ఆర్.జితేందర్, ఎన్.ఎమ్.సి మహిళ అధ్యక్షురాలు కడియాల ఇందిరా, జగదీష్ యాదవ్, సురేష్ యాదవ్, కుమార్ యాదవ్, నిరుడి బాలు, నందిగామ నవీన్, దూసకంటి కళ్యాణ్, విజయ్, శంకర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, లింగాల గంగాధర్, టేకుల ప్రవీణ్ రెడ్డి, వీరబాబు, జక్కా మధుసూదన్, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, ఏలూరి సత్య, శ్రీశైలం యాదవ్, పితాని శ్రీనివాసరావు, మల్లి కార్జున్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు

ఎలివేటెడ్ కారిడార్‌లలో ప్రత్యామ్నాయ మార్గంపై సర్వే నిర్వహించాలి : మహేశ్వర్ రెడ్డి

కంటోన్మెంట్,ఏప్రిల్ 17 ప్రభాతవార్త: సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి మీదుగా కొంపల్లి వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్‌ను ప్రత్యామ్నాయ మార్గం ద్వారా నిర్మిణాలు చేపడితే ఇండ్ల స్థలాలు,ప్రార్థన మందిరాలు స్మశాన వాటికలు కోల్పోకుండా అటు ప్రభుత్వానికి,ఇటు ప్రజలకు మేలు జరిగే విధంగా ఉంటుందని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, గురువారం బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌తో చర్చించి వినతిపత్రం అందజేశారు. బాలంరాయి చౌరస్తా నుంచి ప్రతిపాధించిన టన్నెల్ మార్గం, తాడ్‌బండ్ ముస్లిం స్మశాన వాటిక వద్ద ముగుస్తుంది. ఈ విధంగా జరిగితే అందరికి ఇబ్బందులు ఎదురౌతాయన్నారు. ముస్లిం స్మశాన వాటిక వెనుక నుండి ఓల్డ్ ఏయిర్‌పోర్ట్ రోడ్లు, రన్‌వే టెన్నెల్‌ను కొసాగించాలని సూచించారు. ఫ్లైఓవర్ ప్రారంభిస్తూ బోయిన్‌పల్లి చౌరస్తా మీదుగా డైయిరీ ఫాం రోడ్డు వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తాము సూచించిన మార్గంపై సర్వే చేయాలని విజ్ఞప్తి చేశారు. అలా జరిగితే ప్రార్థన మందిరాలు, దేవాలయాలు, దర్గాలు, మజీద్‌లను కూడా తొలగించకుండా కాపాడుకోవచ్చన్నారు. అదే విధంగా రహదారిని 200 ఫీట్ల నుంచి 150 ఫీట్లకు తగ్గించాలన్నారు.

సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేస్తున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ వి.పి.జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్

తెలుగు రాష్ట్రాల్లో తక్షణమే భూదాన్ యజ్ఞ బోర్డు ఏర్పాటు చేయాలి

-రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

హైదరాబాద్, ఏప్రిల్ 17,ప్రభాతవార్త: తెలంగాణ –ఏపీ రెండు తెలుగు రాష్ట్రాల్లో తక్షణమే భూదాన్ యజ్ఞబోర్డులను ఏర్పాటు చేయాలని వలువురు వక్తలు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆచార్య వినోబా భావే భూదాన్ ఉద్యమానికి 74 ఏళ్లు నిండిన సందర్భంగా ఈ నెల 18 నుంచి ఏడాది పాటు 75వ వసంతాల వజ్రోత్సవాలను నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం అఖిల భారత సర్వోదయ మండల్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథులుగా సిపిఐ ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యదర్శి అజీజీపాషా, అఖిల భారత సర్వోదయ మండల్ జాతీయ అధ్యక్షులు చందన్‌పాల్ తోపాటు వివిధ పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగాకూనంనేని మాట్లాడుతూ రాష్ట్రంలో అన్యాక్రాంతమైన లక్షలాది ఎకరాల భూదాన్ భూములను స్వాధీనం చేసుకొని, నిరుపేద కుటుంబాలకు వంపిణీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అజీజ్‌పాషా మాట్లాడుతూ ఇప్పటికే సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటాలు చేసి, వేలాది మంది నిరుపేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి గుడిసెలు వేయించామని వినోబా భావే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు పాఠశాల విద్యలో ఆచార్య వినోబా భావే భూదాన్ ఉద్యమాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని, ప్రతి ఏటా భూదాన్ డేని సామాజికహితంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మాజీ ఎంఎల్ నర్సింహారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నేత మహేష్, ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, సర్వోదయ మండల్ మేనేజింగ్ ట్రస్టీ షేక్ హుస్సేన్ ఫరీద్, దక్షిణ తెలంగాణ ఇన్చార్జి ఎం.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గంతో అధ్యక్షులు ప్రతాప్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి కార్తీక్ బాసెట్టి తదితరులు

బిజెపి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతోంది: ఎమ్మెల్యే శ్రీగణేష్

అడ్డగుట్ట, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: దేశంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గం మోండా డివిజన్లో వడ్డెర బస్తి నుండి అంబేద్కర్ నగర్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన జై బాపూ జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కల్వ సుజాత పాల్గొన్నారు. బిజెపి మత రాజకీయాలు కుల రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొడుతుందని, తమను ప్రశ్నించిన వారిని, తమను ఎదిరించిన వారిని కేంద్ర దర్యాప్తు సంస్థలైన ఈడి, ఐటి మరియు సిబిఐ లాంటి సంస్థలతో భయపెట్టాలని చూస్తుందని శ్రీగణేష్ అన్నారు. అందులో భాగంగానే నేషనల్ హెరాల్డ్ కేసులో అక్రమంగా ఈడీ చార్జ్ షీట్లో శ్రీమతి సోనియా గాంధీ మరియు రాహుల్ గాంధీ పేర్లను చేర్చి రాజకీయ కక్ష సాధింపుకు దిగుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు.జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి బిజెపి విధానాలను ఎండగడతామని ప్రజలను చైతన్య పరుస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యాంసన్ రాజు చిర్రబోయిన వైష్ణవి,సి సంతోష్ యాదవ్,బద్రి యాదవ్, నరేష్,శ్రీరామ్ ఆనంద్, సత్యనారాయణ, సదానంద్, నాగినేని సరిత తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE I SENIOR CIVIL JUDGE; AT :: MALKAJGIRI
OS No. 130 of 2023

BETWEEN:-
1) KUNDANAM MADHAVI ...PLAINTIFF

AND
1) KUNDANAM PADMAVATHI
2) KUNDANAM SREEDEVI alias P SREEDEVI ...DEFENDANTS

NOTICE THROUGH PAPER PUBLICATION

To,
K PADMAVATHI & K SREEDEVI alias P SREEDEVI, R/o H No

చెంగిచెర్లలో సిసి రోడ్లు ప్రారంభించిన కొత్త కిషోర్ గౌడ్

బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్లలో సిసి రోడ్ ప్రారంభిస్తున్న కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు కొత్త కిషోర్ గౌడ్ , బింగి జంగయ్య యాదవ్

బోడుప్పల్ ఏప్రిల్ 17, ప్రభాతవార్త;
బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ చెంగిచర్ల పరిధి లోని ద్వారకానగర్ కాలని ఫేస్ 1 లో సి సి రోడ్ పనులు ప్రారంభించిన బి బ్లాక్ అధ్యక్షుడు కొత్త కిషోర్ గౌడ్ , మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో కొత్త కిషోర్ గౌడ్, బింగి జంగయ్య యాదవ్ , కుర్రి శివశంకర్ , రాసాల కుమార్ యాదవ్ కాలనీ అధ్యక్షా కార్యదర్శులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

దళితుల సంక్షేమానికి కృషి : రాజ్ కుమార్

మేదర్ రాజ్ కుమార్‌ని సన్మానిస్తున్న చౌకి రవికుమార్ తదితరులు

మలక్ పేట ,ఏప్రిల్ 17, ప్రభాతవార్త : దళితులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంది మరి సంక్షేమానికి కృషి చేస్తామని ఓల్డ్ మలక్ పేట దళిత మోర్చా అధ్యక్షుడు మేదర్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని దళిత జాతికి ఎంతో సేవలు చేసిన మేదర్ రాజ్ కుమార్ కు దళిత రత్న అవార్డును ప్రదానం చేయగా, మాదిగ హక్కుల దండోరా తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ బట్టు రామకృష్ణ మాదిగ ఆధ్వర్యం లో మలక్ పేటలో జరిగిన కార్యక్రమంలో మేదర్ రాజ్ కుమార్ ను చౌకి రవి కుమార్, చీపురు రాజారావు గౌడ్, మలక్పేట్ బిజెపి అధ్యక్షులు సతీష్ సింగ్, మాజీ అధ్యక్షులు రాజు, ఎల్.ఆర్. సత్యనారాయణ తదితరులు పుష్పగుచ్చాలని అందజేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేదర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డివిజన్‌లో అభివృద్ధి పనులు పర్యవేక్షించిన మాజీ మేయర్

ఫిర్జాదిగూడ 26వ డివిజన్లో పనులు పర్యవేక్షిస్తున్న మాజీ మేయర్ అమర్ సింగ్ , పప్పుల అంజిరెడ్డి , బండి శ్రీనివాస్ గౌడ్

మేడిపల్లి , ఏప్రిల్ 17 ప్రభాతవార్త;
పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలోని 26వ డివిజన్లో మాజీ మేయర్ అమర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బండి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి స్థానిక కాలనీ వాసులతో ముఖాముఖి నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, పనుల నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. స్థానిక కాలనీ వాసుల అభిప్రాయాలను సేకరించి, వారి సమస్యలను విన్నారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని, నాణ్యతతో ఎలాంటి రాజీ పడొద్దని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి,బండి శ్రీనివాస్ గౌడ్ , కాలనీ వాసులు పాల్గొన్నారు

ఆధ్యాత్మిక సభలతోనే సమాజంలో మార్పు : డా.చెన్నకిష్ట

నేరెడ్ మెట్, ఏప్రిల్ 17ప్రభాతవార్త : సమాజంలో మార్పు రావాలంటే ఒక్క ఆధ్యాత్మిక సభలతోనే సాధ్యమని ప్రముఖ వైద్యులు సంఘ సేవకులు అంబటి చెన్నకిష్టయ్య ఉద్ఘాటించారు. హైదరాబాద్ లోని నేరెడ్ మెట్ లో నిర్వహించిన మలయాళ స్వామి సత్సంగం 31వ ఆధ్యాత్మిక సభలో ప్రముఖ వైద్యులు డాక్టర్ చెన్నా కిష్టయ్య ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రసంగప్రతి రోజూ భగవద్గీత చదవడమే కాకుండా, ఒక్కో శ్లోకం నుంచి ఆచరణ ముఖ్యం అన్నారు. శ్రీ వేదానందగిరి స్వాముల వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో శ్రీ నిర్వికేశానందగిరి స్వామి, నిమ్మల బిక్షపతి స్వామి, ఆధ్యాత్మికవేత్తలు వేమన కృష్ణ, మల్లేశం పాల్గొని ప్రసంగించారు.

శివారు కాలనీలలో త్వరలో డ్రైనేజీ పైపులైన్ల నిర్మాణం : లచ్చిరెడ్డి

వనస్థలిపురం. ఏప్రిల్.17.ప్రభాతవార్త : బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గారి ఆధ్వర్యంలో జలమండలి జి.ఎం శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి బృందావన్ మెడోస్ శ్రీ శ్రీనివాస కాలనీ జక్కిడి నగర్ కాలనీలో పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీ వ్యవస్థలేని కాలనీలకు నూతన డ్రైనేజ్ పైప్ లైన్ త్వరలో ప్రారంభమవుతుందని మరియు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరలోనే డ్రైనేజీ పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ గారు మాట్లాడుతూ బృందావన్ మెడోస్, శ్రీ శ్రీనివాస కాలనీ మీదుగా జక్కడి నగర్ కాలనీ నుంచి బ్యాంక్ కాలనీలోని శ్రీ వైష్ణవి మెడికల్ షాపు వరకు నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన కోసం జలమండలి సిజిఎం గారు శనివారం రోజు వస్తారని మరియు సోమవారం రోజు డ్రైనేజ్ పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని జలమండలి జనరల్ మేనేజర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం రాజగోపాల్, మేనేజర్ సిరివెన్నెల, బృందావన్ మెడోస్ అధ్యక్షులు శశికాంత్, శ్రీ శ్రీనివాస కాలనీ అధ్యక్షులు చిత్రంజన్, జక్కిడి నగర్ కాలనీ అధ్యక్షులు యాదిరెడ్డి, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్, కాలనీ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి, జగన్మోహన్ చారి, శర్మ, మరియు కాలనీ సభ్యులు తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా : ఎమ్మెల్యే

హయత్ నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎల్ బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రాంతంలోని స్వాతి రెసిడెన్సీ దగ్గర పునః ప్రారంభమైన ట్రంక్ లైన్ పనులను అయన సమీప కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో ఇట్టి ట్రంక్ లైన్ పనుల్లో భాగంగా పక్కన ఉన్న ఒక ప్రైవేట్ స్థలంలో నుంచి అట్టి పైప్ లైన్ వెళుతున్న నేపథ్యంలో అట్టి ప్రైవేటు స్థల యజమానిని ఒప్పించి ట్రంక్ లైన్ నిర్మాణం కోసం సహరించాలని కోరగా.. సానుకూలంగా స్పందించి స్థలం ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగిందన్నారు. అయితే కొందరు నాయకులు స్థల యజమానిని బెదిరించి స్థలం ఇవ్వొద్దని చెప్పడంతో అట్టి ట్రంక్ లైన్ పోవడానికి నిరాకరించారని వివరించారు. దీంతో ఏడాదిన్నారా కాలంగా పనులు నిలిచి పోయాయాని తెలిపారు. దీంతో స్థల యజమానులచే పలు దఫాలుగా మాట్లాడి స్థలం ఇవ్వడానికి ఒప్పించడం జరిగిందన్నారు. ఎన్నో అడ్డంకులు అధిగమించి ప్రస్తుతం పనులు ప్రారంభించు కోవడం సంతోషంగా వుందన్నారు. అధికారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రంక్ లైన్ పనుల్లో ఎత్తుపల్లాలు చూసుకొని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తి స్థాయిలో ట్రంక్ లైన్ ఔట్ లేట్ ఏ ర్పాటు చేయించి సమస్యకు శాశ్వతంగా పరిష్కారం చూపుతామన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, నాయకులు జగదీష్ యాదవ్, చంద్రారెడ్డి, నర్సింగ్ గౌడ్, అనిల్ కుమార్, నాగార్జున రెడ్డి మరియు వాటర్ వర్క్స్ అధికారులు రాజు, ఆయా కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ట్రంక్ లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మంచి కళాశాలను ఎంచుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, విద్యార్థులపైనే ఉంటుంది

-వ్యక్తిత్వ వికాస నిపుణులు డా. గంప నాగేశ్వర్‌రావు

నాచారం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : పదవతరగతి తరువాత మంచి కళాశాలను ఎంచుకోవాల్సిన భాధ్యత తల్లి, తండ్రులు విధ్యార్థులపైపనే ఉంటుందని వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. గంప నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. నాచారం డివిజన్ హబ్సిగూడలోని వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల ఆద్వర్యంలో గత మూడు రోజులుగా విధ్యార్థుల భవిష్యత్ కోసం ఉజ్వల. 2025 పేరుతో మూడు రోజుల పాటు ఉచితంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ ముగింపు కార్యక్రమానికి డా. గంప నాగేశ్వర్‌రావు హాజరై విద్యార్థులకు టెంత్ క్లాస్ తరువాత ఏ కళాశాలను,.. ఏ గ్రూప్‌ను ఎంచుకోవాలనే వివిద ముఖ్య అంశాలపై శిక్షణనందించారు. విద్యార్థులు చదువుతూపాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు వ్యక్తత్వ వికాసంతో పాటు, జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలంటే ఒక లక్ష్యంతో ముందుకు పోవాలని సూచించారు. అనంతరం వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల డైరెక్టర్లు ప్రశాంత్ కుమార్, జె.జగన్మోహన్ రావు, నల్లూరి శ్రీనివాస్ రావు, ఎన్.వంశిధర్, కే.వి సుబ్బారావు, కె.పూర్ణ చందర్ ,కె.ప్రశాంతి తదితరు మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వలమైన భవిష్యత్తు అందించాలని ఉద్దేశంతో ఉజ్వల 2025 పేరుతో హబ్సిగూడలోని వ్యాక్ హోలీ జూనియర్ కళాశాలలో మూడు రోజులపాటు వ్యక్తిత్వ వికాస శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ తో పాటు, వ్యక్తిత్వ వికాస నిపుణులు తమ సలహాలు, సూచనలు విద్యార్థులతో పంచుకున్నారని పేర్కొన్నారు. 2019లో ప్రారంబించిన తమ కళాశాలో ఇంటర్‌తో పాటు జేఈఈ మేన్స్‌లో అత్యుత్తమ ర్యాంకులను సాధిస్తున్నారని అందుకు తమ ప్రణాళిక, పిల్లలు బట్టికోట్టేవిధానం కాకుండా సులభమైన పద్ధతిలో విద్యాభోదనను అందిస్తున్నామని చెప్పారు.ఇటివల వచ్చిన జేఈఈ ఫలితాల్లో 99 శాతం 5గురు,98శాతం 12,97శాతం8,96శాతం 8తో పాటు పలువురు అత్యుత్తమ ర్యాంకును సాధించారని చెప్పారు.

జ్ఞాపికను అందజేస్తున్న కళాశాల డైరెక్టర్లు

రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం: యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సరూర్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: దేశంలో రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి) కార్యదర్శి, సీనియర్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే యెల్మేటి అమరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీకి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అల్మాస్‌గూడకు చెందిన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్, వైఎస్ఆర్‌నగర్, రాజీవ్ గృహకల్ప తదితర ప్రాంతాల్లో నిర్వహించిన ర్యాలీలో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి ప్రదర్శిస్తూ పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్రలు చేశారు. అదే విధంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్‌కు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్రలు చేస్తుందనీ దీనిపై ప్రజలు అప్రమత్తంగా ఉండి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే సమానత్వం, సామాజిక న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కాగా ఈ కార్యక్రమం సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించి అర్హులు వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. సన్నబియ్యం పథకం తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడా లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి, పెద్దబావి బాబు సుదర్శన్‌రెడ్డి, నాయకులు రవికాంత్‌రెడ్డి, రామస్వామి, ఆంజనేయులు, రాజేష్ ఠాకూర్, విజయ్, నాగేందర్‌గౌడ్, అరుణ జ్యోతి, సురేష్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కరపత్రాలు పంచుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి

సోనియా, రాహుల్‌లపై మోడి కక్ష సాధింపు చర్యలు: పారిజాత

పార్టీ నేతలతో కలిసి ధర్నాలో పాల్గొన్న చిగిరింత పారిజాత

సరూర్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: ఎఐసిసి అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేంద్రంలోని ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేతలపై నేషనల్ హెరాల్డ్ విషయంలో అక్రమ కేసులు బనాయించి వారి పేర్లను ఛార్జిషీటులో చేర్చడాన్ని నిరసిస్తూ గురువారం నగరంలోని ఇడి కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులతో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీకి దేశ ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి బిజెపి తట్టుకోలేకపోతున్నదని విమర్శించారు. దర్యాప్తు సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకున్న కేంద్ర ప్రభుత్వం కాంగ్రెస్ అగ్రనేతలపై తప్పుడు కేసులు పెట్టి వేధించాలని చూస్తున్నదని ఆమె ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పారిజాతతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య ఫెడరేషన్

సరూర్‌నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ప్రజా సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని మీర్‌పేట్ కార్పొరేషన్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య ఫెడరేషన్‌ను కలిసింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంటేరు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, పలువురు సభ్యులు కలెక్టర్‌ను కలిసి సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు కార్పొరేషన్‌లో పెరిగిన ఇంటి పన్నులను తగ్గించాలని, అదే విధంగా కార్పొరేషన్ పరిధిలో అక్రమ నీటి వ్యాపారాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పద్మాచారి, శ్రీధర్‌గౌడ్, శ్రావణ్, శివకుమార్, శివ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతల రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ

రామంతాపూర్‌లో రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నేతలు వల్లపు శ్రీకాంత్ యాదవ్,గిరిబాబు తదితరులు

రామంతాపూర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : రామంతాపూర్ డివిజన్ పరిధిలోని సత్యనగర్, లక్ష్మి శ్రీకాంత్‌కాలనీలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ వల్లపు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం రాజ్యంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వల్లపు శ్రీకాంత్ యాదవ్, తవిడబోయిన గిరిబాబు, పూస సత్తయ్య, ముత్యాల జంగయ్య, గరిక సుధాకర్, ముత్యాలు బాబు, యాదగిరిరెడ్డి, కాలనీ వాసులు రవీందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకట్‌రావు, నవీన్, దేవ్య, డేనియల్, స్వామి, మల్లేష్, విద్యావన్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంట్‌లో హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం నడుస్తుందని, యువ వికాసం వంటి పథకాలు నిరుద్యోగులకు వరంగా మారాయన్నారు. అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా రామంతాపూర్‌లోని పలు కాలనీల మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు యాదగిరిరెడ్డి, రాజిరెడ్డి, సందీప్, సతీష్‌గౌడ్, భాస్కర్, విజయ్, జంగారెడ్డి, పెంటయ్య, రాజమౌళి, స్వామి, ఖాసీంగౌడ్, రాంచందర్, అశోక్, జిల్లు, జంగయ్య, శ్రీధర్, అంజాద్, నాగరాజు, సచిన్, నవీన్, చింటూ, రామకృష్ణ, శోభ, శ్రీలత,శాంతి, లక్ష్మి పాల్గొన్నారు.

ఉప్పల్‌లో అర్ధరాత్రి దొంగల సంచారం

ఉప్పల్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : ఉప్పల్‌లోని పలు కాలనీలలో బుధవారం అర్ధరాత్రి దొంగలు పలు ఇళ్లలోకి ప్రవేశించి చోరీలకు ప్రయత్నించారు. సిసి కెమెరాలలో దొంగల వివరాలు రికార్డు అయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ఉప్పల్ అన్నపూర్ణకాలనీ, రాఘవేంద్రకాలనీలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గోడ దూకి ఇళ్లలోకి ప్రవేశించారు. ఇళ్లలో చోరీకి ప్రయత్నించి విఫలం అయ్యారు. కొన్ని ఇళ్లల్లో సైకిల్స్, ఇతర పరికరాలు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు పేర్కొన్నారు. కాలనీలలో గస్తీ పెంచాలని స్థానికులు కోరారు. దీనిపై సిఐ ఎలక్షన్‌రెడ్డి స్పందిస్తూ ఉప్పల్ పరిసర కాలనీలో గస్తీ ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ప్రజలు విలువైన వస్తువులు ఇళ్లలో ఉంచుకోవద్దని సూచించారు.

నేడు డయల్ యువర్ డిఎం

- డిపో మేనేజర్ సమత

మలక్ పేట,ఏప్రిల్ 17, ప్రభాతవార్త: డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని ఈనెల 18వ తేదీ శుక్రవారం చేపడుతునట్లు దిల్ షుక్ నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ టి. సమత ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని కోరారు. ప్రయాణికులు తమ సలహాలు, సూచనలు, ఫిర్యాదులను డిపో మేనేజర్ కి తెలియజేయ వలసిందిగా పేర్కొన్నారు.ప్రయాణికులు సెల్ నెంబర్ 9959226137లో సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు సంప్రదించవలసిందిగా తెలిపారు.

పటేల్ కుంట చెరువులో గుర్రపు డెక్కపై కెమికల్ స్ప్రే

పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, ఏప్రిల్ 17 ప్రభాతవార్త : నాచారం పటేల్ కుంట చెరువులో విపరీతంగా పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని జోనల్ కమిషనర్ కు ప్రత్యేకంగా కార్పొరేటర్ వినతిప్రతాన్ని అందజేశారు. దీంతో అందుకు స్పందించిన జెడ్‌సీ తొందరలోనే పటేల్ కుంట చెరువులో కూడా ఎఫ్‌టీసీ యంత్రం ద్వారా గుర్రపు డెక్క తొలగిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని కోర్పరేటర్ పేర్కొన్నారు. గురువారం ఇంటర్నాలజీ సిబ్బందితో గుర్రపు డెక్క పై కెమికల్ స్ప్రే చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాయి జన శేఖర్,మేకల ముత్యం రెడ్డి, బాలరాజ్,రామచందర్, యూసుఫ్, మంగోల్ శివకుమార్, శ్రీనివాస్, నరసింహ, సూపర్వైజర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

అంధ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన కార్పొరేటర్

సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: బి బ్లాక్స్‌లోని అంధ బాలికల వసతి గృహాన్ని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి సందర్శించారు. వసతిగృహంలోని బాలికలకు అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వసతిగృహంలోని బాలికలకు ఎలాంటి ఇబ్బందులు రానీయవద్దని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఆస్రా, డిప్యూటి డిఇఓ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కక్ష సాధింపుతో వ్యవహరిస్తున్న బిజెపి : భాస్కర్‌రెడ్డి

ఆందోళన చేస్తున్న భాస్కర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:
కేంద్రంలోని బిజెపి ప్రబుత్వం కాంగ్రెస్ నాయకుల పట్ల కక్షా ధోరణితో వ్యవహరిస్తుందని టీపిసిసి సబ్యుడు దేవభాస్కర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, నరేంద్రమోడీ రాజకీయ కక్ష సాధింపు ధోరణిని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఈడి కార్యాలయం ముందు నిరసన ధర్నా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలపై అక్రమ కేసులు బనాయించి కేసులు పెడుతున్నారని అన్నారు. సోనియా, రాహుల్‌పై కేసులు పెట్టడం బిజెపి దహన కాండకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండి మధుసూదన్‌రావు, దన్‌రాజ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదువుకోవాలి:ఉప్పల

విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త: విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిని పెంచుకొని ఇష్టంతో చదువుకోవాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. నాగోల్ ప్రబుత్వ పాఠశాల వార్షికోత్సవం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల మీద వుందని, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, సీఐ. సూర్యనాయక్, కొలను చంద్రశేఖర్‌అజాద్, సత్యనారాయణగౌడ్, కన్నగౌడ్ చిరంజీవిగౌడ్, రవికుమార్, లక్ష్మీదేవి, రవికుమార్, కట్ట ఈశ్వరయ్యగౌడ్ పాల్గొన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో గావ్‌చలో బస్తీచలో

కార్యక్రమంలో పాల్గొన్న రంగా నరసింహగుప్తా, కృష్ణప్రకాష్

ఎల్.బి.నగర్, ఏప్రిల్ 17 ప్రభాతవార్త:
చైతన్యపురి బీజేపీ డివిజన్ అధ్యక్షులు నవీన్‌యాదవ్ ఆధ్వర్యంలో గురువారం చైతన్యపురి డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో గావ్‌చలో బస్తీచలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రంగా నర్సిహ్మాగుప్త, జిల్లా కార్యక్రమ ఇంచార్జి శ్యామల హాజరయ్యారు. బస్తీలలోనే నిరుపేదల నివాసాలలో సహపంక్తి